Digital, tmedia.net.in

టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

శుక్రవారం 09/10/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

వైద్యులు ఉండరు
సేవలు అందవు!

అలంకారప్రాయంగా సామాజిక ఆరోగ్య కేంద్రాలు



. టీ మీడియా, అక్టోబర్ 8 , హైదరాబాద్ బ్యూరో : మారుమూల గ్రామాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడానికి ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల (సీహెచ్?సీ) పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తోంది. గతంలో

మిగతా 2వ పేజీలో..

సీఈసీ రాజీనామా చేయాల్సిందే

- **మహాత్మా గాంధీకి నివాళులు**
- **రాజ్‌ఘాట్‌లో ఇండీ కూటమి నేతల నిరసన**

టీ మీడియా, అక్టోబర్ 8 , ఢిల్లీ బ్యూరో:సర్ వివాదం నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్? రాజీనామా చేయాలని డిమాండ్?తో మూడు రోజులుగా దిల్లీ దద్దరిల్లుతోంది. బుధవారం జంతర్ మంతర్?వద్ద ధర్నా నిర్వహించేందుకు ప్రయత్నించగా మార్గమధ్యంలోనే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. గురువారం కూడా విపక్ష ఎంపీలు భారీ నిరసనలు చేపట్టనున్నారు.

స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశీస్సులతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ ఎంపీలు స్పష్టం చేశారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళన ఆగదని తేల్చి చెప్పారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి దాదాపు 300 మంది ఉభయ సభల ఎంపీలు బస్సులో రాజ్ ఘాట్?కు వెళ్లారు. జాతిపిత మహాత్మా గాంధీ స్మారకం వద్ద ఒక్కొక్కరుగా నివాళులర్పించారు. దిల్లీలో శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్లు తెలిపారు.అంతకుముందు మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఓట్ల దొంగతనం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, యువత సమస్యలన్నీ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, వల్లభ్ భాయ్ పటేల్ వంటి మహానాయకులు సాధించి పెట్టిన స్వేచ్ఛను, ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఆరోపించారు. లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమను రెండు రోజులుగా నిరసన తెలపకుండా అడ్డుకున్నారని, మొదటి రోజు ఎన్నికల సంఘం వద్ద, బుధవారం జంతర్ మంతర్ వద్ద అడ్డుకుని దాడులు చేశారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేష్ కుమార్, మోహన్ భగవత్ లు నేరపూరిత కుట్ర ద్వారా రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఓట్లను దొంగిలించి దేశాన్ని హైజాక్ చేశారని, త్వరలోనే ఆ నలుగురిని చట్టం ముందుకు తెస్తామన్నారు.

రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరిన ఇండీ కూటమి



ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవనున్నారు. అందుకోసం అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఆ సమయంలో

మిగతా 2వ పేజీలో..



ఇండీ కూటమి 'చలో లోక్‌భవన్' ఉద్రిక్తం

- **మంత్రులను అరెస్ట్ చేసిన పోలీసులు**

టీ మీడియా, అక్టోబర్ 8 , హైదరాబాద్ బ్యూరో : హైదరాబాద్‌లో 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్ భవన్ ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు

మిగతా 2వ పేజీలో..

ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ

అభివృద్ధి , ఆర్థిక పరిస్థితిపై వివరణ



టీ మీడియా, అక్టోబర్ 8 , ఢిల్లీ బ్యూరో: దిల్లీలో రెండో రోజు సీఎం చంద్రబాబు వరుస భేటీలతో బిజీబిజీగా గడిపారు. ఈ క్రమంలోనే చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీతో సుమారు గంటన్నరపాటు సమావేశమయ్యారు. ప్రధాని నివాసం సెవన్ లోకకల్యాణ్ మార్గ్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నదుల అనుసంధానంపై ఇరువురు చర్చించారు. పోలవరం ప్రాజెక్ట్ తాజా నివేదికతో పాటు గోదావరి కావేరి నదుల అనుసంధానం వల్ల కలిగే లాభాలను మోదీకి ముఖ్యమంత్రి వివరించారు. ఈ అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీరు సమృద్ధిగా అందుతుందని చెప్పారు.దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయని మోదీకి చంద్రబాబు వివరించారు. ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. అదేవిధంగా ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై ప్రధానికి సీఎం తెలియజేశారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు.ఎల్‌నినో ప్రభావంతో ఏపీలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిందని

మిగతా 2వ పేజీలో..

బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక ఎన్నికలు..అనిల్ చంద్ర పునేఠా



టీ మీడియా, అక్టోబర్ 8 , విజయవాడ : ఏపీలో స్థానిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు, సంసిద్ధతపై ఇవాళ విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా, కార్యదర్శి డా. మల్లికార్జున్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ డైరెక్టర్ సంపత్?కుమార్?తో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపైనే ప్రధానంగా చర్చించినట్లు పునేఠా తెలిపారు. సున్నితమైన ప్రాంతాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ఠ చర్యలు ఉండాలని ఆదేశించారు.ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ ద్వారానే ఇవి జరుగుతాయని చెప్పారు. ఇప్పటికే అవసరమైన బ్యాలెట్ బాక్సులను స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశామన్నారు. ఇందుకోసం రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌ను ఫైనల్ చేస్తామని అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు.

8 యుద్ధాలను ఆపా



నోబెల్ శాంతి బహుమతికి నేనే అర్హుడిని: ట్రంప్

టీ మీడియా, అక్టోబర్ 8 , ఢిల్లీ బ్యూరో: ప్రపంచంలో అత్యున్నతమైన నోబెల్ శాంతి బహుమతికి తానే పూర్తిగా అర్హుడినని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించుకున్నారు. ఇప్పటివరకు ఏ అమెరికా అధ్యక్షుడూ చేయని విధంగా ప్రపంచ శాంతి కోసం తాను విశేష కృషి చేశానని, ఏకంగా ఎనిమిది యుద్ధాలను ఆపానని ఆయన పాతపాటే పాడారు. నార్వేజియన్ పీస్ కమిటీ శుక్రవారం ఈ అవార్డులను ప్రకటించనున్న నేపథ్యంలో శ్వేతసౌధంలో మీడియాతో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు నోబెల్ పురస్కారం ఇవ్వకపోతే, అది ఆ కమిటీకే పెద్ద అవమానమని ఆయన అన్నారు. 2009లో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు నోబెల్ బహుమతి ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆయనకే తెలియదంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. గత ఏడాది నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, మారియా కొరినా మచాడో ఆ అవార్డుకు తనకంటే ట్రంపే ఎక్కువ అర్హుడని చెబుతూ ఆమె బహుమతిని తనకు అందించారని గుర్తుచేశారు. వివిధ దేశాలపై వాణిజ్య సుంకాలను అస్త్రంగా ఉపయోగించి, అనేక యుద్ధాలు జరగకుండా అడ్డుకోగలిగానని ట్రంప్ చెప్పుకొచ్చారు. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతలను కూడా త్వరలోనే పరిష్కరిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తానెన్నో యుద్ధాలను ఆపానని, నోబెల్ శాంతి బహుమతికి తన కంటే అర్హులెవరూ లేరంటూ గతంలో కూడా చాలాసార్లు ట్రంప్? పేర్కొన్నారు. నోబెల్ కమిటీని ఉద్దేశిస్తూ, వారి నిర్ణయం ఏంటో తమకు తెలియదని, తనలాంటి వారికి ఈ పురస్కారం

మిగతా 2వ పేజీలో..

వైద్యులు ఉండరు.. సేవలు అందవు!

'వైద్య విధాన పరిషత్' (టీవీవీపీ) పరిధిలో పని చేసిన ఈ కేంద్రాలను ఈ ఏడాది 'సెకండరీ హెల్త్ డైరెక్టరేట్' (డీఎస్?హెచ్?)కు బదిలీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 30 పడకల సామర్థ్యం కలిగిన సీహెచ్?సీలు 72, 50 పడకల సామర్థ్యం కలిగినవి 31 ఉన్నాయి.ఈ ఆసుపత్రుల్లో వివిధ రకాల శస్త్ర చికిత్సలు, ప్రసవాలు నిర్వహించే సదుపాయాలు ఉండాలి. నిబంధనల ప్రకారం 30 పడకల ఆసుపత్రిలో 12 మంది వైద్యులు, 50 పడకల ఆసుపత్రిలో 14 మంది వైద్యులు విధుల్లో ఉండాలి. కానీ రాష్ట్రంలోని అన్ని సీహెచ్?సీలలో పని చేస్తున్న మొత్తం వైద్యుల సంఖ్య 200 కంటే తక్కువగానే ఉంది. దీనివల్ల సుమారు 60 నుంచి 70 ఆసుపత్రుల్లో ప్రసవాలు జరగడం లేదు.

ఇవీ కొన్ని ఉదాహరణలు

కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి సీహెచ్?సీలో గత రెండు నెలలుగా ప్రసూతి సేవలు నిలిచిపోయాయి. గైనకాలజిస్ట్ పోస్టు ఖాళీగా ఉండటంతో, ఔట్ పేషెంట్ విభాగానికి వచ్చే గర్భిణీ స్త్రీలను పరీక్షించడానికి ఎవరూ అందుబాటులో లేరు.సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం సీహెచ్?సీలో కేవలం ఇద్దరు వైద్యులు మాత్రమే డిప్యుటేషన్‌పై పని చేస్తున్నారు. అక్కడ ప్రసవాలు ఆగిపోవడమే కాకుండా, ఇతర వైద్య సేవలను అందించడం కూడా చాలా కష్టంగా మారింది. గత ఏడాది కాలంలో అక్కడ ఒక్క ప్రసవం కూడా జరగకపోవడం ఆ కేంద్రం దుస్థితిని తెలియజేస్తోంది.భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో సాధారణ ప్రసవాలు జరిగేవి. కానీ గత కొన్నేళ్లుగా అక్కడ ప్రసవాలు జరగడం లేదు.కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట ఆసుపత్రికి రోజుకు 200 మంది వరకు ఔట్ పేషెంట్లు వస్తున్నప్పటికీ, అక్కడ జరిగే ప్రసవాలు ఇతర వైద్య సేవల సంఖ్య తగ్గింది. అక్కడ ఉన్న ఎక్స్?రే యంత్రాలు కూడా సరిగ్గా పని చేయడం లేదు. ప్రసవాలు నిర్వహించడానికి అవసరమైన గైనకాలజిస్టులు, పిల్లల వైద్య నిపుణులు, మత్తు వైద్యుల కొరత వేధిస్తోంది. గిరిజన ప్రాంతాలైన ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ వంటి గిరిజన ప్రాంతాల్లోని సీహెచ్‌సీలలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది.

సిజేరియన్ల సంఖ్య పెరుగుతోంది

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రసవాలు సులభతరం చేయడంలో సీహెచ్‌సీలు కీలక పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే అక్కడి వైద్యులు సాధారణంగా సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తారు. అయితే ఈ కేంద్రాల్లో సుమారు 80 శాతం ప్రసవ సేవలు నిలిచిపోవడంతో మారుమూల ప్రాంతాల ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసి వస్తోంది. అక్కడ వైద్యులు ప్రధానంగా సిజేరియన్లు చేస్తున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే గణాంకాల ప్రకారం రాష్ట్రంలో జరిగే ప్రసవాలలో 62.2 శాతం సిజేరియన్లే. గత కొన్ని నెలలుగా డీఎస్?హెచ్? పరిధిలోని ఆసుపత్రులపై సమగ్ర పర్యవేక్షణ కొరవడింది. కమిషనర్‌ను నియమించకపోవడమే కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో (సీహెచ్‌సీ) సేవల అస్తవ్యస్తతకు దారి తీసిందని విమర్శకులు పేర్కొంటున్నారు.

8 యుద్ధాలను ఆపా

ఇవ్వకపోవడమే వారికి అలవాటుగా కనిపిస్తోందని ట్రంప్ వ్యాఖ్యానించారు.

ఎవరిని వరిస్తుందన్న విషయంపై ఉత్కంఠ

నోబెల్ శాంతి బహుమతిని ఏటా నార్వేజియన్ నోబెల్ కమిటీ ప్రదానం చేస్తోంది. ఈ ఏడాదికి గానూ ఈ పురస్కారాన్ని అక్టోబర్ 9న ప్రకటించనున్నారు. ఈ పురస్కారం కోసం గతేడాది ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ చివరకు వెనెజువెలా హక్కుల కార్యకర్త మరియా కొరీనా మచాడోను ఈ పురస్కారం వరించింది. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మరియా కొరీనాకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ పేర్కొంది. అయితే, ఈ పురస్కారాన్ని వెనెజువెలా ప్రజలతోపాటు తమ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తోన్న డొనాల్డ్ ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నానని చెప్పారు.తనకు లభించిన నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్‌నకు అందజేశారు మచాడో. వెనెజువెలా ప్రజల స్వేచ్ఛకోసం కృషి చేస్తున్న ట్రంప్‌నకు ఇది గుర్తింపు అని ఆమె తెలిపారు. మచాడో నుంచి అవార్డును స్వీకరించిన అనంతరం ట్రంప్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, పరస్పర గౌరవానికి ఇది సూచిక అని అన్నారు. దీనిపై నోబెల్ కమిటీ వివరణ కూడా ఇచ్చింది. ఒకసారి నోబెల్ ప్రకటించిన తర్వాత దానిని రద్దు, బదిలీ చేయడం లేదా ఇతరులతో పంచుకోవడం కుదరదని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఈ ఏడాది నామినేషన్లలో ట్రంప్ పేరు ఉండొచ్చని గతంలోనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ఎవరిని వరిస్తుందన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది.

ఏఐ భద్రత, డీప్‌ఫేక్‌ల కట్టడిపై సమాలోచనలు

మానవ కేంద్రిత విధానానికే తొలి ప్రాధాన్యత

ఏఐ నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 08 కృత్రిమ మేధ (ఏఐ) నియంత్రణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఏఐ భద్రత, డీప్‌ఫేక్‌ల కట్టడి, మానవ కేంద్రిత విధానం వంటి అంశాలపై దృష్టి సారిస్తూ, నెల రోజుల్లోగా ఒక సంప్రదింపుల పత్రం తీసుకురానున్నట్లు కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఈ పత్రం ఆధారంగానే భవిష్యత్తులో ఏఐ నియంత్రణ నిబంధనలను రూపొందించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ అభివృద్ధి నివేదిక విడుదల కార్యక్రమంలో గురువారం ఆయన మాట్లాడారు. ఏఐ నియంత్రణకు సమయం ఆసన్నమైందని, ఈ టెక్నాలజీని ఎలా నియంత్రించాలనే దానిపై అభిప్రాయాలు సేకరించేందుకే ఈ సంప్రదింపుల పత్రం విడుదల చేస్తున్నట్లు తెలిపారు. "ఏఐ వినియోగానికి సంబంధించిన భద్రత అత్యంత ముఖ్యమైన అంశం. దీనిపై దృష్టి సారించేలా ఒక నియంత్రణ-కేంద్రీకృత సంప్రదింపుల పత్రం తీసుకురావాలని నేను విభాగాన్ని కోరుతున్నాను" అని వైష్ణవ్ పేర్కొన్నారు. డీప్‌ఫేక్‌లు సమాజంలో పెను సంక్షోభాన్ని సృష్టించగల ఒక పీడ అని వైష్ణవ్ అభివర్ణించారు. వాటి సామర్థ్యం రోజురోజుకు మెరుగవుతోందని, ప్రజలు వాటిని సులభంగా నమ్మి తప్పుడు మార్గాల్లోకి వెళుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డీప్‌ఫేక్‌ల వల్ల సమాజంలో తప్పుడు అభిప్రాయాలు, కథనాలు ప్రచారంలోకి వస్తాయని ఆయన హెచ్చరించారు. ప్రతిపాదిత నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌లో నైపుణ్యాభివృద్ధి, భద్రత, టెక్నాలజీ అభివృద్ధిలో ఎవరూ వెనుకబడకుండా చూడటం వంటి అంశాలు కూడా ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. ఏ మార్పు వచ్చినా అందులో మానవాళి ప్రయోజనాలకే పెద్దపీట వేయాలని, నియంత్రణ విధానంలో ఇదే కేంద్ర బిందువుగా ఉండాలని ఆయన అన్నారు. ఏఐని కేవలం చట్టాల ద్వారా మాత్రమే నియంత్రించలేమని, సాంకేతికత, చట్టం కలగలిసిన 'టెక్నో-లీగల్' పరిష్కారం అవసరమని వైష్ణవ్ అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, యూజర్ హార్మ్, డీప్‌ఫేక్‌ల వంటి ప్రమాదాలను ఎదుర్కోవడంలో సంస్థలదే ప్రాథమిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. "ఈ సంప్రదింపుల పత్రం ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తాం. నెల రోజుల్లో ఈ పత్రం విడుదల చేస్తాం. దాని ఆధారంగా నియంత్రణ ప్రక్రియలో ముందుకు వెళతాం" అని అశ్విని వైష్ణవ్ వివరించారు.

సీఈసీ రాజీనామా చేయాల్సిందే



ఎన్నికల సంఘంపై వస్తోన్న ఆరోపణలకు సంబంధించి వినతి పత్రం సమర్పించనున్నారు. ఇందులో పాల్గొనేందుకు బంగాల్ మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఇప్పటికే దిల్లీకి చేరుకున్నారు.

చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం'

ఇదిలా ఉండగా, సీఈసీకి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన ఇండీ కూటమి ఎంపీలు పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్ గురువారం భోపాల్‌లో ఆందోళన నిర్వహించింది. వ్యాపమ్ స్క్వేర్ నుంచి బోర్డ్ ఆఫీస్ స్క్వేర్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "ఓటును కాపాడండి, దేశాన్ని కాపాడండి" అనే నినాదంతో భోపాల్ నగర జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన ఈ నిరసనలో సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సహా పలువురు పాల్గొన్నారు. ఓటు హక్కును కాపాడుకునేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతామని తెలిపారు.

ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ

చంద్రబాబు పేర్కొన్నారు. కరవు నష్టాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. అలాగే మదనపల్లెలో ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యాలను కూడా ప్రధానికి చెప్పారు. విశాఖకు మెట్రోను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధానికి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో అరుదైన ఘనత సాధించిన మోదీ సేవలను కొనియాడారు. సీఎం, పీఎంగా స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని చూపారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో దేశానికి సేవలు అందించారని ప్రశంసించారు. అనంతరం విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను మోదీకి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అందించారు.

అంతకుముందు చంద్రబాబు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలపై చర్చించారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించామన్న సీఎం ఆ అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చొరవ తీసుకోవాలని అమిత్? షాను విజ్ఞప్తి చేశారు.

నిధుల కొరత రాకుండా చూడండి

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కలిశారు. రూ. 30,000ల కోట్లతో చేపట్టిన జల్‌జీవన్ మిషన్?-అమరజీవి జలధార పనుల వివరాలను అందజేశారు. పోలవరం పనుల పురోగతిపై ఇరువురు నేతలు సమీక్షించారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం నిర్మాణం పూర్తి చేసి, జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా జరుగుతున్నాయని సీఎం పేర్కొన్నారు. పోలవరం నిర్మాణానికి ఎలాంటి నిధుల కొరత రాకుండా చూడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.ఏపీలో 95 లక్షల గ్రామీణ కుటుంబాల్లో 62 లక్షల మంది ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని సీఆర్? పాటిల్?కు చంద్రబాబు వివరించారు. తాజాగా 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు మంచినీటి కనెక్షన్లు అందించేలా జేజేఎం-అమరజీవి జలధార పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిన పనులకు నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేసేలా చూడాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఐదు నదుల అనుసంధానం పైనా చర్చించారు.కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన చంద్రబాబు అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. 189 కిలోమీటర్ల పొడవైన ఓఆర్?ఆర్? అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా అత్యంత కీలకమని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర తీర ప్రాంత అభివృద్ధితో పాటు కనెక్టివిటీ పెంచేందుకు దోహదపడే బీచ్ రోడ్డు ప్రాజెక్టుపైనా దృష్టి సారించాలన్నారు.తీరప్రాంతంలోని నగరాలు, పర్యాటక ప్రాంతాలు, పోర్టులు, పారిశ్రామిక కేంద్రాల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించేందుకు బీచ్ రోడ్ ఉపయోగపడుతుందని అమిత్? షాకు చంద్రబాబు వివరించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను కలిపేలా ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహ దారి, వంతెనల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమైన సీఎం పోర్టుల అభివృద్ధికి 20,378 ఎకరాల ఉప్పు భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. ఏపీలోని వాణిజ్య పంటలకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నటుడు నానా పటేకర్ కన్నుమూత

గుండెపోటుతో పటేకర్ కన్నుమూత

'నటసామ్రాట్'గా ప్రత్యేక గుర్తింపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 08 భారతీయ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గోవాలోని తన నివాసంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 5:20 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఆసుపత్రి వర్గాలు ధ్రువీకరించాయి. ఆసుపత్రికి తీసుకొచ్చిన తర్వాత దాదాపు 45 నిమిషాల పాటు వైద్యులు ఆయనను బతికించేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయన మరణవార్తతో చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది. 1978లో 'గమన్' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నానా పటేకర్, తన విలక్షణమైన నటన, డైలాగ్ డెలివరీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'పరిందా', 'అబ్ తక్ ఛప్పన్', 'యశ్వంత్', 'పజూద్' వంటి చిత్రాలతో ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా 2000 తర్వాత 'శక్తి: ది పవర్', 'అపహరణ్', 'టాక్సీ నెం 9211' వంటి సినిమాల్లో ఆయన నటన విమర్శకుల మన్ననలు పొందింది. ఒకవైపు సీరియస్ పాత్రలతో అలరిస్తూనే, మరోవైపు కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. 'వెల్‌కమ్' (2007), 'వెల్‌కమ్ బ్యాక్' (2015) చిత్రాలలో ఆయన పోషించిన 'ఉదయ్ శెట్టి' పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. 'రాజ్‌నీతి' చిత్రంలో ఆయన నటనకు ఫిలింఫేర్ అవార్డుకు నామినేట్ అయ్యారు.

ఇండీ కూటమి 'చలో లోక్‌భవన్' ఉద్రిక్తం

మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, వామపక్ష పార్టీ నేతలు ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు.

రాజీనామా చేయాలని డిమాండ్

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన 'చలో లోక్‌భవన్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్ భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు.

ఇండీ కూటమి ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీ లోక్‌భవన్ వద్దకు చేరుకునే సరికి భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. బారికేడ్లను ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా నిలువరించారు. దీంతో పోలీసులకు, ఇండీ కూటమి నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో మంత్రులు పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి లోక్ భవన్ ఎదుట నడిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో మంత్రులను అదుపులోకి తీసుకుని డీసీఎంలోకి ఎక్కించి పంజాగుట్ట పీఎస్‌కు తరలించారు.మంత్రుల అరెస్ట్‌తో లోక్‌భవన్ ప్రాంగణం మరింత ఉద్రిక్తంగా మారింది. రాజ్యాంగబద్ధమైన సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తోందని, ప్రశ్నించే గొంతులను పోలీసులతో నొక్కేయాలని చూస్తోందని అరెస్ట్? అయిన నాయకులు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీజేపీవ్యతిరేక ఓట్లు తొలగించే కుట్ర

- సర్ ప్రక్రియతో ఆ కుట్రకు తెరతీసారు
- అభిజీత్ దీప్కే, ధ్రువ్ రాఠీ, ప్రకాశ్ రాజ్
- సీఈసీ రాజీనామాకు పలువురు డిమాండ్
- పీపుల్స్ ట్రైబ్యునల్ పేరుతో భారీ నిరసన
- కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన



న్యూఢిల్లీ, అక్టోబర్ 08 కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. కొద్ది రోజులుగా ఈ సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, ఇతర ప్రతిపక్ష పార్టీలు సహా కాక్రోచ్ జనతా పార్టీ, ఇతర పౌర సమాజ సంఘాలు నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వంపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసే వర్గాల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడానికే ఈ సర్ ప్రక్రియను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేపీ, ఇతర పౌర సమాజ ప్రతినిధులతో కలిసి బెంగళూరులోని ఫ్రీడమ్ పార్కులో 'పీపుల్స్ ట్రైబ్యునల్' పేరిట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభిజీత్ దీప్కే సహా ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ, నటుడు, కార్యకర్త అయిన ప్రకాశ్ రాజ్- ఎన్నికల సంఘం తీరుపై విరుచుకుపడ్డారు. సర్ ప్రక్రియను తీవ్రంగా విమర్శించిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కొందరు తాము బతికే ఉన్నాయని చూయించేందుకు ఈ కార్యక్రమానికి వచ్చారని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే వారిలో కొందరిని వేదికపైకి తీసుకొచ్చి 'వారు భౌతికంగా చనిపోలేదు. కానీ మన దేశంలో ప్రజాస్వామ్యం చనిపోతోంది.' అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లు, ఇంకా ఒక్క కర్ణాటకలోనే దాదాపు కోటి ఓట్లు తొలగించారని ఆయన ఆరోపించారు. ఓట్లను తొలగించి, దొంగిలించి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యారని విమర్శించారు. ప్రధాని, ఎన్నికల సంఘం కలిసి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని అన్నారు. మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలతోనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల సంఘం అధికారులు ఓట్లు తొలగిస్తున్నారని విమర్శలు చేశారు. ఇదే సమయంలో రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన ద్వారా దక్షణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని కూడా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ దీనిని అడ్డుకోవాలని దీప్కే పిలుపునిచ్చారు. ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ మాట్లాడుతూ- తాను ఏ రాజకీయ పార్టీ తరఫున ఈ కార్యక్రమానికి రాలేదని, కేవలం సాధారణ పౌరుడిగా పాల్గొన్నట్లు తెలిపారు. అలానే ఓట్ల చోరీ అనేది ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించిన సమస్య కాదని, ప్రతి పౌరుడికీ సంబంధించిన అంశమని వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషన్ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పూర్తిగా లోపించాయని, ఓటరు జాబితా నుంచి పేర్లను ఇష్టారాజ్యంగా తొలగించడం, కొత్తగా చేర్చడం చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం కోర్టు ఆదేశించే వరకు బిహార్‌లో తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాల్ని ఎన్నికల సంఘం ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. బంగాల్‌లోనూ ఎన్నికలకు ముందు సుమారు 70 వేల మంది ఓటర్ల పేర్లను తొలగించి, ఫలితాల తర్వాత మళ్లీ చేర్చారని ధ్రువ్ రాఠీ ఆరోపించారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. నటుడు, కార్యకర్త ప్రకాశ్ రాజ్ కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రక్రియతో ఓట్ల తొలగింపు కేవలం ఓటు హక్కుపై దాడి మాత్రమే కాదని, ఇది దేశ ప్రజల ఆత్మగౌరవంపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు. 'మా పోరాటం కేవలం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాతోనే ఆగిపోదు. ఒక వ్యక్తి స్థానంలో మరో వ్యక్తి వచ్చినా ఎలాంటి మార్పు ఉండదు. ఈ సర్ ప్రక్రియనే పూర్తిగా రద్దు చేయాలి.' అని ప్రకాశ్ రాజ్ డిమాండ్ చేశారు. గిరిజనులు, ముస్లింలు, పేదలు, ఇతర మైనారిటీ వర్గాల ఓటర్లనే లక్ష్యంగా చేసుకొని వారి ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇక నిరసనకారులు తమ ఆందోళనలను శాంతియుతంగా కొనసాగించాలని, పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు వారి తరఫున తాము పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

విద్యార్థి కుటుంబానికి యస్.బి.ఐ.టి. ఆర్థిక చేయూత



టీ మీడియా, అక్టోబర్ 8,ఖమ్మం:యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన పొనుగంటి శ్రీకాంత్ ఆకస్మిక మృతి పట్ల వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయంగా రూ।. 2 లక్షలు కుటుంబ సభ్యులకు గురువారం అందజేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఏఐ అండ్ ఎం.ఎల్) విద్యార్థి అయిన పి. శ్రీకాంత్ గత సంవత్సరం నవంబర్‌లో రోడ్ యాక్సిడెంట్‌కు గురై మృతి చెందడం తమను తీవ్రంగా కలిచి వేసిందని, తల్లి దండ్రులకు ఆర్థిక స్వాలంభన నిమిత్తం తమ కళాశాల తరుపున ఈ ఆర్థిక సహాయం అందించినట్లు తద్వార మృతుడి కుటుంబానికి తమ కళాశాల భరోసాను అందించగలదని కృష్ణ ఆశించారు. మూడు సంవత్సరాలుగా తమ కళాశాలలోని విద్యార్థుల ఒంటరి తల్లి లేదా తండ్రి, విద్యార్థుల ఆకస్మిక మృతి వంటి కారణాల వలన కుటుంబం అస్తవ్యస్తం కాకుండ కళాశాల తరుపున ఆదుకునే సదుద్దేశంతో 2లక్షల రూపాయలు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంబించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఖమ్మం జిల్లా వరద బీభత్సంలో నాయకన్‌గూడెంకు చెందిన విద్యార్థి తల్లి దండ్రులను కోల్పోడం, తండ్రిని కోల్పోయిన విద్యార్థి వంటి పరిస్థితులలో ఇటువంటి సహాయాన్ని గతంలో అందించినట్లు కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య గుర్తుచేశారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, ఆర్దంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పధకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి. రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి పొనుగంటి శ్రీనుకు గురువారం కళాశాలలో 2లక్షల రూపాయల చెక్‌ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పై లాఠీచార్జి ఖండనీయం

- జిల్లా కాంగ్రెస్ నాయకుడు తిరుపతిరావు



టీ మీడియా,అక్టోబర్08,సింగరేణి(కారేపల్లి): ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు తెలిపారు.ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులపై పోలీసులను ప్రయోగించడం అప్రజాస్వామికమని ఆయన విమర్శించారు.ఓటు చోరీ అంశంపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన పోరాటం సందర్భంగా ఆయనను పోలీసులు అరెస్టు చేశారని,దీనికి నిరసన వ్యక్తం చేస్తున్న క్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిపై పోలీసులు లాఠీచార్జి చేయడం దారుణమని ఇమ్మడి పేర్కొన్నారు.ప్రజల తరపున ప్రశ్నించే ఎంపీలపై లాఠీలు ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీయడమేనన్నారు.ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు.“ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది.ప్రజాప్రతినిధుల గొంతును పోలీసుల లాఠీలతో అణచివేయాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు” అని అన్నారు.ఓటు చోరీపై కాంగ్రెస్ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు.ప్రజల్లో బీజేపీపై విశ్వాసం తగ్గుతోందని,అధికార బలంతో ప్రతిపక్షాల గొంతును అణచివేయడం ఎక్కువ కాలం సాధ్యం కాదన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలే బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,పీఎస్ఆర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు అందజేత



టీ మీడియా, అక్టోబర్ 8 ,పెబ్బేరు:వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం గ్రామ పంచాయతి కార్యాలయంలో లబ్ధి దారులకు ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వం జి పి వో హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అత్యాదునిక సెక్యూరిటీ ఫీచర్లు కలిగిన రేషన్ కార్డులను పంపిణీ చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగేష్ పంచాయతి కార్యదర్శి నాగరాజు డీలర్ భాను జల్లి సుధాకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గుట్ట చైర్మన్‌కు రాయల నాగేశ్వరరావు సన్మానం

టీ మీడియా, అక్టోబర్ 8 ,ముదిగొండ:ముదిగొండ గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వృద్ధగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం (గుట్ట) నూతన చైర్మన్‌గా ఎన్నికైన కొమ్ము నర్సింహారావును తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు అభినందనపూర్వకంగా ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ముదిగొండ గుట్ట దేవస్థానాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన పాలకమండలి నేతృత్వంలో స్వామివారి ఆలయం భక్తులకు మరిన్ని మెరుగైన వసతులతో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. గుట్ట సమగ్ర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో ముదిగొండ గ్రామ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ మాణిక్యం అఖిల్ దాస్, కాంగ్రెస్ నాయకులు వేల్పుల హరికృష్ణ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పెరిగిన నీటి డిమాండ్



- గేట్ వాల్వ్‌ల ఏర్పాటుకు చర్యలు

టీ మీడియా, అక్టోబర్ 08, అశ్వాపురం: ఆయుర్వేదిక్ ఆసుపత్రి వద్ద ఉన్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌కు మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా అందకపోవడంపై గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ చేసిన ఫిర్యాదు మేరకు గురువారం మిషన్ భగీరథ డీఈ, ఏఈ మరియు సిబ్బంది బృందం ట్యాంక్‌ను పరిశీలించింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, ఉష్ణోగ్రతల పెరుగుదల కారణంగా అన్ని గ్రామపంచాయతీల్లో నీటి వినియోగం, డిమాండ్ గణనీయంగా పెరిగిందని తెలిపారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ఒకేసారి అధిక మోతాదులో నీటిని పంపింగ్ చేసి సరఫరా చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.అశ్వాపురం హెడ్‌క్వార్టర్ మేజర్ గ్రామపంచాయతీ కావడంతో ఇక్కడ నీటి అవసరం మరింత అధికంగా ఉంటుందని సర్పంచ్ సదర్ లాల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయుర్వేదిక్ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌కు అవసరమైన స్థాయిలో నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.నీటి సరఫరాను సమర్థవంతంగా నియంత్రించేందుకు గేట్ వాల్వ్‌లు ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మిషన్ భగీరథ అధికారులు సూచించారు. దీనిపై గ్రామపంచాయతీ సానుకూలంగా స్పందించి, గేట్ వాల్వ్‌ల ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు చేపడతామని సర్పంచ్ సదర్ లాల్ తెలిపారు.ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం, పెరిగిన ఉష్ణోగ్రతలు, అధికమైన నీటి డిమాండ్ నేపథ్యంలో అశ్వాపురం గ్రామపంచాయతీకి నిరంతర, సమర్థవంతమైన నీటి సరఫరా అందించేందుకు మిషన్ భగీరథ శాఖతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ సలీం, ఏఈ నితిన్, సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి యాకూబ్ , సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ఫుడ్ పాయిజన్

టీ మీడియా, అక్టోబర్ 8 పెబ్బేరు:వనపర్తి జిల్లా పెబ్బేరు పరిధిలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 40 నుంచి 50 మంది విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ అయ్యింది బుదవారం రాత్రి చికెన్ తినీ అస్వస్థతకు గురైనట్టు తెలుస్తోంది హాస్టల్ వార్డెన్ భర్త గుట్టు చప్పుడు కాకుండా పెబ్బేరు పి హెచ్ సి లో వైద్య పరీక్షలు చేయిస్తున్నారు హాస్టల్ వార్డెన్ వార్డెన్ భర్తను వివరణ అడగగా ఫుడ్ పాయిజన్ కాలేదని వైరల్ ఫీవర్ టెస్టు లు చేయిస్తున్నామని మాట మారుస్తున్నారు జర్నలిస్టులు ఎ బి వి పి నాయకులు వివరాలు కోరగా నిన్న హాస్టల్లో హెల్త్ క్యాంపు జరిగిందని 22 మంది పిల్లలకు వైరల్ ఫీవర్ వున్నట్లు చెబుతున్నారు ప్రిన్సిపల్ ను హెల్త్ క్యాంపు విషయం గూర్చి తెలియదని అబద్ధం చెబుతున్నాడు పి హెచ్ సి లో సైతం వైద్య సిబ్బంది కాలేజి వార్డెన్ కు వత్తాసు పలుకుతున్నారు వివిధ జిల్లాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థినులు ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటే చెప్పుకోలేని పరిస్థితులు



నెలకొన్నాయని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఈ విషయం వాట్సాప్ ద్వార సమాచారం అందుకొని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ దయాకర్ రెడ్డి కాంగ్రెస్ నేతలు కాలేజీ నీ సందర్శించి విద్యార్థులను పరామర్శించారు అక్కడ ఒక విద్యార్థికి కాళ్ళు చేతులు పని చేయడం లేదని ఏడుస్తుండగా అక్కడే వీడియో కవరేజీ చేస్తున్న టీవి 5 రిపోర్టర్ విజయ్ స్పందించి విద్యార్థిని కిందకు తీసుకువచ్చారు అంబులెన్స్ అందుబాటులో లేక టౌన్ ప్రెసిడెంట్ దయాకర్ రెడ్డి కారులో విద్యార్థులను ఎక్కించి పి హెచ్ సి కి తరలించారు అందుబాటులోకి వచ్చిన 108 లో మిగతా విద్యార్థులను ఎక్కించి పంపారు పి హెచ్ సి లో చికిత్స పొందుతున్న విద్యార్థులు.

భూ సమస్యలను పరిష్కరిస్తాం

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌లి

టీ మీడియా, అక్టోబర్ 8 ,సత్తుపల్లి:భూమి హక్కులకు సంబంధించి రైతులు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకున్న సమస్యల పరిష్కారానికి పాత రికార్డులు, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, నిజమైన హక్కుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు.సత్తుపల్లి మండలం బేతుపల్లి రెవెన్యూ నారాయణపురం గ్రామంలో భూ రీ–సర్వే ప్రక్రియ, భూ సమస్యల పై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, రైతులతో ముఖాముఖిలో భాగంగా అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, నారాయణపురం గ్రామంలో భూ రీ–సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితి, భూమిపై ఎవరు సాగులో ఉన్నారు, ఎంత విస్తీర్ణంలో ఉన్నారు తదితర వివరాలు స్పష్టంగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు.గ్రామంలో గతంలో భూముల నమోదు, సీలింగ్ భూముల గుర్తింపు, పట్టా భూములకు సంబంధించిన రికార్డుల్లో వ్యత్యాసాలను పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, క్షేత్రస్థాయి పరిస్థితులతో సమగ్రంగా పరిశీలించి పరిష్కరిస్తామని రైతులకు కలెక్టర్ స్పష్టం చేశారు.బేతుపల్లి భూ రీ–సర్వేలో భాగంగా పలు బృందాల ద్వారా చేపట్టిన సర్వే ఆధారంగా మ్యాప్‌లను రూపొందిస్తున్నామని, అన్ని మ్యాప్‌లను సమన్వయం చేసి నారాయణపురం గ్రామానికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూ యజమానికి వారి పేరుపై ఉన్న భూమి విస్తీర్ణం, సర్వేలో గుర్తించిన విస్తీర్ణం తదితర వివరాలతో నోటీసులు జారీ చేస్తామని అన్నారు.నోటీసులు అందుకున్న రైతులు తమ భూమి విస్తీర్ణం, హక్కులు లేదా రికార్డులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు ఉంటే సంబంధిత ఆధారాలతో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.గ్రామంలోని



భూములకు సంబంధించి సుమారు 60 ఏళ్లకు పైగా ఉన్న పాత రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పాత పహాణీలు, సీలింగ్ భూములకు సంబంధించిన రికార్డులు, గతంలో జరిగిన భూ బదలాయింపులు, పట్టాలు, సాదాబైనామా తదితర వివరాలను పరిశీలించి భూమి హక్కులపై స్పష్టత తీసుకురానున్నట్లు తెలిపారు.భూమి ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉందో క్షేత్రస్థాయి సర్వే ద్వారా గుర్తించగలిగామని, అయితే ఆ భూమి వారికి ఏ విధంగా సంక్రమించింది, ఎవరి నుంచి కొనుగోలు చేశారు, గతంలో ఎవరి పేరుపై నమోదై ఉంది వంటి వివరాలు రైతులు ఆధారాలతో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు అందించే సమాచారాన్ని పాత రికార్డులతో అనుసంధానం చేసి భూమి హక్కులపై స్పష్టత తీసుకువస్తామని కలెక్టర్ తెలిపారు.భూ రికార్డుల్లో ఉన్న సమస్యల కారణంగా భూములను విక్రయించలేకపోతున్నామని పలువురు రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి సమస్యలు ఉన్న రైతులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని తమ భూమి హక్కుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సూచించారు. తమకు భూమి ఎవరి నుంచి సంక్రమించింది, ఎప్పుడు కొనుగోలు చేశారు, గతంలో ఎవరి పేరుపై రికార్డులో ఉంది తదితర వివరాలకు సంబంధించిన పత్రాలను అందిస్తే, అందుబాటులో ఉన్న పాత రికార్డులతో వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు అందించే దరఖాస్తులను సంబంధిత రికార్డులతో సరిపోల్చి పరిశీలించిన అనంతరం సమస్యకు సంబంధించిన వివరాలను రైతులకు తెలియజేస్తామని, పరిష్కరించిన అంశాల వివరాలను గ్రామపంచాయతీ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మండల ప్రత్యేక అధికారి ముజాహిద్, సత్తుపల్లి మండల తహసీల్దారు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఇదెక్కడి విడ్డూరం'సర్'

సర్ తుది జాబితాలో 2.43 కోట్ల మంది
తగ్గనున్న 69 లక్షల ఓట్లు!



టీ మీడియా, అక్టోబర్ 8 , హైదరాబాద్ బ్యూరో : తెలంగాణలో నవంబరు 9న ఎన్నికల సంఘం ప్రకటించే తుది జాబితాలో 2,43,23,059 మందికి చోటు లభించనుంది. నోటీసులు అందుకున్న మరో 21,64,654 మంది ఓటర్లపై క్షేత్ర స్థాయిలో విచారణ కొనసాగుతోంది. దీంతోపాటు ఫారం-6 ద్వారా కొత్త ఓటరు నమోదు కోసం వచ్చిన మరో 4.50 లక్షల దరఖాస్తులపైనా విచారణ చేపట్టాల్సిన ప్రక్రియ ఉంటుంది. ఈ రెండు కలిపి మొత్తం 26.14 లక్షల మంది ఓటర్లపై విచారణ పూర్తయితే నవంబరు 9న తుది జాబితాలో చోటు దక్కే ఓటర్లపై మరింత స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి.

నేరుగా ఓటర్ల తుది జాబితాలో

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో కీలకంగా మారిన అభ్యంతరాలు, ఫిర్యాదులు గడువు బుధవారంతో ముగిసింది. కొత్త ఓటర్ల నమోదుకు ఎలాంటి అవకాశం లేకపోవడంతో తుది జాబితాపై అధికారులు ఓ అంచనాకు వచ్చారు. సర్ ముసాయిదా జాబితా అనంతరం 1,71,99,536 మంది ఓటర్ల వివరాల్లో ఎలాంటి అభ్యంతరాలు, లోపాలు లేకపోవడంతో వారిని నేరుగా ఓటర్ల తుది జాబితాలో చేర్చారు. మరో 93 లక్షల మందికి అన్-మ్యాపింగ్, అనామలీస్ కారణాలతో నోటీసులు జారీ చేశారు. వారిలో ఇప్పటి వరకు 71,23,526 మంది ఓటర్ల వివరాలపై సంతృప్తి పొందడంతో తుది జాబితాలోకి అర్హత సాధించారు. మొత్తం మీద బుధవారం వరకు 2,43,23,059 మంది తుది జాబితాతో ఉన్నారు.

ఆ ఓట్లు పోయినట్లే

రాష్ట్రంలో సర్ షెడ్యూల్‌కు ముందు 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా ఎన్యూమరేషన్ పత్రాల సమర్పణ అనంతరం ఆ సంఖ్య 2,64,87,213 మందికి పడిపోయింది. 2.64 కోట్ల మంది మాత్రమే ముసాయిదా జాబితాకు అర్హత సాధించారు. చిరునామాలో లేకపోవడం, మృతి చెందడం, శాశ్వతంగా వలస వెళ్లడం, డూప్లికేట్(ఏఎస్‌డీడీ) వంటి కారణాలతో మిగతా 73,39,235 మంది ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. కొత్త ఓటర్ల కోసం ఫారం-6 ద్వారా ఆశించిన స్థాయిలో అప్లికేషన్లు రాలేదు. ప్రస్తుతం విచారణ దశలో ఉన్న 26.14 లక్షల ఓట్లు, తుది జాబితాకు చేరిన 2.43 కోట్లతో కలిపి మొత్తం 2.69 కోట్ల వరకు ఓటర్ల జాబితా చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాత ఓటర్ల జాబితాతో పోల్చితే ఎస్?ఐఆర్? ప్రక్రియ ద్వారా రాష్ట్రంలో మొత్తం మీద 69 లక్షల వరకు ఓట్లు తగ్గిపోనున్నట్లు తెలుసోంది.

- భార్య ఓటు రద్దు చేయాలంటూ చనిపోయిన భర్త దరఖాస్తు

టీ మీడియా, అక్టోబర్ 8 , హైదరాబాద్ బ్యూరో : హైదరాబాద్? నగరంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో మరో అనుమానాస్పద దరఖాస్తు బహిర్గతమైంది. ఐదేళ్ల కిందట చనిపోయిన వ్యక్తి తన భార్య ఓటును రద్దు చేయాలంటూ ఎన్నికల అధికారులకు అప్లై చేసినట్లు ఉన్న ఫారం?-7 ముషీరాబాద్‌లోని భోలక్‌పూర్ డివిజన్‌లో బుధవారం వెలుగులోకి వచ్చింది.


అదే నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్, పోలింగ్ సెంటర్?-210లో ఇటీవల 31 మంది ఓట్లను రద్దు చేయాలంటూ బీజేపీ బీఎల్ఏ చేసిన దరఖాస్తులు వెలుగులోకి రావడంతో అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై దుమారం రేగుతుండగానే మరో ఫారం-7పై కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రెస్?మీట్?లో వివరాలను వెల్లడించారు.

ఐదేళ్ల క్రితమే చనిపోయిన వ్యక్తి పేరిట దరఖాస్తు

భోలక్‌పూర్‌కు చెందిన రఫీకుద్దీన్ అనే వ్యక్తి ఐదేళ్ల క్రితం మరణించారు. ఆయన పేరుతో భార్య సుల్తానా మృతి చెందినట్లు పేర్కొంటూ, ఆమె ఓటును రద్దు చేయాలంటూ ఎన్నికల అధికారులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారు. విచారణలో భాగంగా సుల్తానా బతికున్నట్లుగా తెలియడంతో బోగస్ ఫారం-7 విషయం వెలుగు చూసింది. ఆమె ఓటును రద్దు చేయాలంటూ దరఖాస్తు చేసిందెవరనే విషయంపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై పోలీస్ కేసు నమోదు చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. సమావేశంలో భోలక్‌పూర్ కాంగ్రెస్ నేతలు రహీముద్దీన్, వాహీద్ హుస్సేన్, కాంగ్రెస్ బీఎల్ఏ మహ్మద్ చాన్‌కాన్ తదితరులు పాల్గొన్నారు.

కలకలం రేపుతున్న బోగస్? ఫారం-7 పత్రాలు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్?)? ప్రక్రియలో బోగస్ ఫారం-7 పత్రాలు కలకలం



రేపుతున్నాయి. కట్టలు కట్టలుగా ఉన్న ఫారం-7 నకిలీ పత్రాలపై తెలంగాణ విధానసభ నంబరు, విధానసభ పేరు, బూత్ నంబరు, పేరు అని టైప్ చేసి ఉండటం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల్లోని బూత్‌లకు ఇదే పద్ధతిలో బోగస్ ఫారం-7 పత్రాలు పంపిణీకి సిద్ధంగా ఉంచినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే వీటిని ఎవరు పంపిణీ చేస్తున్నారనేది ఇప్పటికీ రహస్యంగానే ఉండటం గమనార్హం.

నకిలీ పత్రాల కట్టలపైన ఉన్న తెల్ల కాగితంపై విధానసభ అని రాసి ఉండడంతో ఇతర రాష్ట్రాల్లోనే ఈ పత్రాలను ముద్రించే అవకాశముందని పలు రాజకీయ పార్టీలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. స్థానికంగా ప్రింట్ చేస్తే తెలంగాణ శాసనసభ అని రాస్తారు. శాసనసభను విధానసభ అని ఇతర రాష్ట్రాల్లోనే ముఖ్యంగా ఉత్తరభారత్?లోనే సంభోదిస్తారని చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల్లోనే ఈ పత్రాలను ముద్రించి ఉంటారని భావిస్తున్నారు.

పూర్తిస్థాయిలో దృష్టి పెట్టకపోతే ఒక వర్గాన్ని టార్గెట్?గా చేసుకొని పెద్దఎత్తున ఈ ఫారం-7 పత్రాలు ముద్రించి ఉండటం, వాటిని గంపగుత్తగా ఇస్తుండటం వెనక ఉన్న ఆలోచనపై ఆయా రాజకీయ పార్టీలు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై లోతైన సమగ్ర దర్యాప్తు చేస్తేనే పూర్తి వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం ఉందని అంటున్నాయి. స్థానిక ఈఆర్వోలు దీనిపై విచారణ జరిపి ఠాణాల్లో కేసులు నమోదు చేయాలని, ఎన్నికల సంఘం ఆదేశాలు ఇస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో దృష్టి పెట్టకపోతే ఈ పత్రాల ప్రింటింగ్ ఎక్కడ జరిగింది? రాష్ట్రానికి ఎవరు సప్లై చేశారనే వివరాలు బయటకు వచ్చే అవకాశాలు లేవని అర్థమవుతోంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇతర రాష్ట్రాల్లోనూ ఇలాంటి ఘటనలు జరిగినట్లు పెద్ద ఎత్తు ప్రచారం జరుగుతోంది. అక్కడి, ఇక్కడి పత్రాలు ఒకేచోట ముద్రించారా? అనే కోణంలో సమగ్ర దర్యాప్తు చేయాలని పలు రాజకీయ పార్టీలు ఈసీని డిమాండ్ చేస్తున్నాయి.

ఆ మేయర్ సీట్లు ఎవరికి..?

టీడీపీ, జనసేన, బీజేపీ..


టీ మీడియా, అక్టోబర్ 8 , అమరావతి బ్యూరో : లోకల్ వార్ కోసం ఎవరి వ్యూహాలు వారివే అన్నట్టుగా మారాయి. ముఖ్యంగా కూటమి పార్టీలు కీలక నగరాల్లోని మేయర్ స్థానాలపై అప్పుడే కర్చీఫ్‌లు వేసుకున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. రిజర్వేషన్లు ఖరారైన వెంటనే సీట్ల సర్దుబాటులో భాగంగా ముందుగా మేయర్ సీట్ల అంశంపైనే క్లారిటీ వచ్చే అవకాశం ఉందని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇంతకీ ఏ పార్టీ ఎక్కడ పాగా వేయాలనుకుంటోంది ? ఎవరి లెక్కలు ఎలా ఉన్నాయి

మెజార్టీ స్థానాల్లో గెలుపు లక్ష్యంగా వ్యూహాలు

స్థానిక ఎన్నికలను ఏపీలోని అధికార కూటమి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మూడు పార్టీలు కలిసి మరోసారి భారీ విజయం సాధించాలని ప్లాన్ చేసుకుంటున్నాయి. అందుకు తగ్గట్టుగానే సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నాయి. రిజర్వేషన్లు ఖరారై, నోటిఫికేషన్ విడుదలైన వెంటనే క్షేత్రస్థాయిలోకి ఎంట్రీ ఇచ్చి మెజార్టీ స్థానాలు దక్కించుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి.

మేయర్ సీట్ల పంపకంపై కూటమి ఫోకస్

స్థానిక ఎన్నికల్లో సీట్ల పంపకంపై దృష్టి పెట్టిన కూటమి పార్టీలు.. ముందు కీలకమైన మేయర్ స్థానాల పంపకంపైనే ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. ఏపీలో 10 కీలక మేయర్ స్థానాల్లో ఏ పార్టీ పోటీలో ఉంటుందనే చర్చ జరుగుతోంది. విశాఖ, రాజమండ్రి మేయర్ స్థానాలపై బీజేపీ ఫోకస్ చేసిందని.. ఈ రెండు స్థానాలు కోరుతోందని వార్తలు వినిపిస్తున్నాయి.



కాకినాడ, మచిలీపట్నంపై జనసేన ఫోకస్?

ఇక కాకినాడ, మచిలీపట్నం మేయర్ స్థానాలను జనసేన ఆశిస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఏలూరు, విజయవాడ, నెల్లూరు, కర్నూలు, గుంటూరు సహా ఇతర కార్పొరేషన్లలో టీడీపీ బరిలో ఉండే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇక తిరుపతి మేయర్ స్థానం కోసం ఏ పార్టీ రేసులో నిలుస్తుందన్నది ఉత్కంఠగా మారింది.

మేయర్ స్థానాలపై వైసీపీ ఫోకస్

మరోవైపు వైసీపీ కూడా మేయర్ స్థానాలపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా నెల్లూరు నుంచి ఆనం విజయ్ కుమార్ రెడ్డి పేరును ఖరారు చేసింది. ఒకవేళ రిజర్వేషన్ మారితే అభ్యర్థిని మార్చాలని నిర్ణయించింది.

నెల్లూరు మేయర్ సీటుపై రసవత్తర పోరు

నెల్లూరులో టీడీపీ నుంచి రూప్ కుమార్ యాదవ్‌తో పాటు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కుమార్తె సాయి వైష్ణవి కూడా మేయర్ సీటు కోసం పోటీ పడుతున్నట్టు ప్రచారం సాగుతోంది. దీంతో నోటిఫికేషన్ రాకముందే నెల్లూరు మేయర్ సీటు కోసం పోటీ రసవత్తరంగా మారినట్టు కనిపిస్తోంది.

రిజర్వేషన్లు ఖరారైతే మేయర్ సీట్లపై క్లారిటీ

ఏపీలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారైన వెంటనే ముందుగా మేయర్ సీట్లపైనే స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. కూటమి పార్టీ ఇప్పటికే దీనిపై ఓ అవగాహనకు వచ్చినా.. రిజర్వేషన్ల కోసమే ఎదురుచూస్తున్నాయనే ప్రచారం జరుగుతోంది.

రన్నర్ పిల్లి రాజుకు ఘన సన్మానం



టీమీడియా, ఖమ్మం: వాకర్స్ ఇంటర్నేషనల్ 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లకారం ట్యాంక్ వాకర్స్ క్లబ్, శ్రీ దుర్గ మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీస్‌కు చెందిన ప్రముఖ రన్నర్, అథ్లెట్ పిల్లి రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, పిల్లి రాజు తన అద్భుతమైన క్రీడా ప్రదర్శనలతో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రానికి, ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకువస్తున్నారని అభినందించారు. ముఖ్యంగా 100 కిలోమీటర్ల అల్ట్రా రన్‌తో పాటు, లడఖ్‌లో అత్యంత క్లిష్టమైన 72 కిలోమీటర్ల కర్దుంగ్ లా చాలెంజ్ ను పూర్తి చేయడం గొప్ప విజయమని అన్నారు. సుమారు 17,678 అడుగుల ఎత్తులో, అత్యల్ప ఉష్ణోగ్రతలు, తక్కువ ఆక్సిజన్ వంటి ప్రతికూల పరిస్థితుల్లో 72 కిలోమీటర్ల పరుగు పూర్తి చేయడం సాధారణ విషయం కాదని, అలాంటి కఠినమైన సవాళ్లను అధిగమించిన గొప్ప విజేత మన ఖమ్మం జిల్లా వాసి కావడం జిల్లాకు గర్వకారణమని దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. పిల్లి రాజు కేవలం పతకాలు సాధించడమే కాకుండా, "రన్ ఫర్ హెల్త్ -- సే నో టు డ్రగ్స్ " అనే సందేశంతో యువతను ఆరోగ్యం, క్రీడలు మరియు క్రమశిక్షణ వైపు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఆయన కృషి ఎంతోమంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కొలనుపాక శ్రీనివాసరావు, కార్యదర్శి భోగి వెంకన్న, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ డా. డీసీపీ రావు, శ్రీ దుర్గ మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు దొంతు జ్ఞానేశ్వరి, జోనల్ చైర్‌పర్సన్ కొలనుపాక రమాదేవి, కోచ్ ఖాదర్ బాబా తదితరులతో పాటు వాకర్స్ క్లబ్ సభ్యులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోగులను ఆకట్టుకునే ప్రకటనలపై నిషేధం

- డాక్టర్లు, దవాఖానల ప్రచారంపై నియంత్రణ

టీ మీడియా, అక్టోబర్ 8 , ఢిల్లీ బ్యూరో : వైద్యులు, దవాఖానలు ఇకపై రోగులను ఆకట్టుకోవడానికి సోషల్ మీడియాను ఇష్టానుసారంగా వాడుకోలేరు. నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) జారీచేసిన కొత్త నిబంధనల ప్రకారం ఇన్‌స్టాగ్రామ్, ఇన్‌ఫ్లూయెన్సర్ మార్కెటింగ్, స్పాన్సర్డ్ పోస్టులు, ఏఐ సృష్టించిన ప్రచారాలను కూడా వైద్య ప్రకటనల పరిధిలోకి తీసుకువచ్చాయి. దవాఖానలు/వైద్య సంస్థలు, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్లు పాటించవలసిన నైతిక ప్రకటనలు, ప్రజా సమాచార ప్రసారంపై ఎన్ఎంసీ ఈనెల 6న జారీ చేసిన కొత్త మార్గదర్శకాలు తక్షణమే అమల్లోకి వచ్చాయి.వైద్య సేవలను మార్కెట్ చేయడానికి, రోగుల అభిప్రాయాలు, డబ్బు చెల్లించి రాయించిన లేదా నకిలీ సమీక్షలు, తప్పుదోవ పట్టించే వాదనలు, హామీతో కూడిన చికిత్స ఫలితాలు, రోగుల కథనాలను ఉపయోగించకుండా ఈ నిబంధనలు వైద్యులను నిషేధిస్తున్నాయి. వైద్యులు కేవలం ఆరోగ్య అవగాహన



కోసమే కాకుండా, తమ వ్యక్తిగత బ్రాండ్‌లను నిర్మించుకోవడానికి, రోగులను ఆకర్షించడానికి కూడా ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఇతర వేదికలను ఎక్కువగా ఉపయోగిస్తున్న తరుణంలో ఎన్ఎంసీ ఈ చర్య తీసుకుంది. ప్రజారోగ్య సమాచారానికి, వాణిజ్య ప్రచారానికి మధ్య ఎన్ఎంసీ ఇప్పుడు మరింత స్పష్టమైన గీతను గీసింది. తమ వాదనలకు రుజువులు చూపగలిగితే తప్ప తమ చికిత్స, సౌకర్యం లేదా నైపుణ్యం ఇతరుల కంటే శ్రేష్ఠమైనవని వైద్యులు చెప్పుకోరాదని వైద్య నియంత్రణ సంస్థ స్పష్టం చేసింది.

దుర్గమ్మ భక్తులకు డిజిటల్ సేవలు

- అందుబాటులోకి 'దసరా 2026' యాప్




టీ మీడియా, అక్టోబర్ 8 , విజయవాడ : విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సరికొత్త సాంకేతికతతో రూపొందించిన 'దసరా 2026' మొబైల్ యాప్ అందుబాటులోకి వచ్చింది. దుర్గమ్మ దర్శన వేళలు, అమ్మవారి దసరా అలంకారాల విశేషాలతో పాటు ఉత్సవాల పూర్తి సమాచారాన్ని, సేవలను ఈ యాప్ ద్వారా భక్తులు వేలిముద్రలపైనే వీక్షించవచ్చు. ప్రస్తుతం ఇది గూగుల్ ప్లేస్టోర్‌లో లభ్యమవుతోంది.

ఈ యాప్ విశిష్టత ఏంటంటే ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్‌ను అనుసంధానించారు. భక్తులు తమకు కావలసిన ఏ సమాచారాన్ని అడిగినా అది టెక్స్ట్ రూపంలో చూపించడంతో పాటు, వాయిస్ రూపంలో స్పష్టంగా చదివి వినిపిస్తుంది. అత్యంత సులువైన ఇంటర్‌ఫేస్‌తో రూపొందించిన ఈ యాప్‌లో 10 రోజుల పాటు జరిగే వేడుకల వివరాలను తేదీల వారీగా పొందుపరిచారు.అన్ని సేవలకు ఒకే వేదిక క్యూలైన్లలో దర్శనానికి పట్టే సమయం, అన్నప్రసాదం వితరణ హాళ్లు, లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీ వివరాలను భక్తులు ఎప్పటికప్పుడు ఈ యాప్?లో తెలుసుకోవచ్చు. దేవస్థానం ఉచిత బస్సుల లైవ్ ట్రాకింగ్, పార్కింగ్ ప్రాంతాలు, హోల్డింగ్ పాయింట్లు, ఘాట్‌ల సమాచారాన్ని మ్యాప్ నావిగేషన్‌తో సహా ఇందులో జతపరిచారు. యాప్‌లోని ఐకాన్‌పై క్లిక్ చేయగానే భక్తులు ఉన్న చోటు నుంచి ఆయా ప్రాంతాలు ఎంత దూరంలో ఉన్నాయో రూట్ మ్యాప్ చూపిస్తుంది.సరికొత్తగా చిన్నారుల రక్షణ కోసం 'ఆర్ఎఫ్ఐడీ' చేతి బ్యాండ్‌ల ట్రాకింగ్ వ్యవస్థను కూడా ఇందులో చేర్చారు. అత్యవసర వైద్య సేవలు, పోలీస్, ఫైర్ విభాగాల సంబర్లతో పాటు భక్తులు తమ ఫిర్యాదులు, సూచనలు అందించేందుకు ప్రత్యేక విభాగం ఉంది. అత్యవసర ప్రకటనలు, రియల్ టైమ్ అలర్ట్‌లను నేరుగా భక్తుల మొబైల్‌కే చేరవేసేలా ఈ యాప్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులంతా ఈ డిజిటల్ సేవలను వినియోగించుకుని దుర్గమ్మ దర్శనాన్ని సులభతరం చేసుకోవాల్సిందిగా అధికారులు కోరుతున్నారు.అన్నప్రసాదం హాళ్ల వివరాలు, దర్శనానికి ఎంత సమయం పడుతోందనే సమాచారం.ప్రసాదాల కౌంటర్లు ఎక్కడెక్కడున్నాయి, అక్కడ రద్దీ ఎలా ఉంటోంది.దేవస్థానం బస్సులు, వాటి లైవ్ ట్రాకింగ్,పార్కింగ్ వివరాలు, మ్యాప్ నావిగేషన్,అత్యవసర వైద్య సేవలు, పోలీసు, ఫైర్ వివరాలు,చిన్నారుల భద్రతకు ఆర్ఎఫ్ఐడీ చేతిబాండ్‌లు,భక్తుల ఫిర్యాదులు, ఫీడ్‌బ్యాక్, సూచనలు,రియల్‌టైమ్ అలర్ట్స్, అత్యవసర ప్రకటనలు.

ప్రజాస్వామ్య హక్కులపై దాడి

- -లాఠీచార్జిని ఖండించిన సీపీఐ(ఎం)



టీ మీడియా,అక్టోబర్08,సింగరేణి(కారేపల్లి):స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితా నుంచి ఓట్లను తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు ఆరోపించారు.గురువారం కారేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు,యువతీ యువకులపై పోలీసులు లాఠీచార్జి చేయడం,అక్రమ అరెస్టులకు పాల్పడటం దారుణమని ఖండించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని,అటువంటి నిరసనలను పోలీసు బలగాలతో అణచివేయాలని చూడటం సరికాదన్నారు..ప్రజాస్వామ్య హక్కులు,ఓటు హక్కు పరిరక్షణ కోసం శాంతియుతంగా పోరాడుతున్న వామపక్ష, ప్రజాసంఘాల నాయకులపై లాఠీచార్జి చేయడం,అరెస్టులకు పాల్పడటం అప్రజాస్వామికమన్నారు.ఇటువంటి చర్యలను తక్షణమే నిలిపివేసి ప్రజల ఓటు హక్కును కాపాడాలని కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణకు రూ.2500 కోట్లు

- ప్రత్యేక కార్పొరేషన్? ఏర్పాటు చేసే యోచన



టీ మీడియా, అక్టోబర్ 8 , హైదరాబాద్ బ్యూరో : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు బ్యారేజీలను అందుబాటులోకి తెస్తామన్న ప్రభుత్వం పునరుద్ధరణపై దృష్టిసారించింది. ఆ మూడు ప్రాజెక్టుల పునరుద్ధరణకి దాదాపు రూ.2,500 కోట్ల వరకు వ్యయం అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసింది. ఆ నిధుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ లేదా వేరే వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న అంశంపై సర్కార్ ఆలోచన చేస్తోంది. గుత్తేదారులకు చెల్లించాల్సిన రూ.800 కోట్లకు పైగా పెండింగ్ బిల్లులపై కసరత్తు కొనసాగుతోంది.

బ్యారేజీల పునరుద్ధరణకు రూ.2,500 కోట్లు

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులకి సుమారు రూ.2,500 కోట్లు వ్యయం కావచ్చని నీటిపారుదల శాఖ ప్రాథమిక అంచనాకు వచ్చింది. డిజైన్లు ఖరారైన తర్వాత మరింత స్పష్టత రానుంది. అందులో మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు ఎక్కువ వ్యయం కానుంది. మూడు బ్యారేజీలకు దయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టాలని సీసీ బ్లాకులు కొట్టుకుపోవడంతో స్టిల్లింగ్ బేసిన్ విస్తరించాలని నిర్ణయించారు. మేడిగడ్డలో 60 మీటర్ల వరకు అన్నారం, సుందిళ్లలో 45 నుంచి 50 మీటర్ల వరకు విస్తరించాల్సి ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

బ్యారేజీ నుంచి గేట్ల ద్వారా నీరు కిందకుపడి ఎగిరిపడే ప్రాంతంలోని సీసీ బ్లాకులు కొట్టుకుపోవడం వల్ల నష్టం జరిగిందని నిర్ధారణకు వచ్చారు. మేడిగడ్డ ఏడో బ్లాక్ పునరుద్ధరణను పూర్తిస్థాయి మట్టం వరకు పెంచి ఓవర్‌ఫ్లోగా మార్చడం, బ్లాక్ మొత్తం తొలగించి మళ్లీ నిర్మించడం ఇలా ఏ పద్ధతిలో చేయాలన్న అంశంపై వ్యయం ఆధారపడి ఉంటుంది. బ్లాక్ మొత్తం తొలగించి మళ్లీ నిర్మించాలంటే ఎక్కువ వ్యయం అవుతుందని తెలుస్తోంది.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసే యోచన

పునరుద్ధరణ పనులు చేయడానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ లేదా వేరే వ్యవస్థను ఏర్పాటు చేయాలని నీటిపారుదల శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదించనున్నట్లు తెలిసింది. పునరుద్ధరణ పనిని 9 నెలలు లేదా ఏడాదిలో పూర్తి చేయాలనే నిబంధన పెట్టనున్నారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన తర్వాత నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీకి పని పూర్తైనట్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ కొనసాగుతోంది. అన్నారంలో మాత్రం ఇది పూర్తైంది. ఈ నేపథ్యంలో నిర్మాణ సంస్థలతో అనుబంధ ఒప్పందాలు చేసుకోవడంపై కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే ప్రత్యేక కార్యదర్శి కర్నల్ పరీక్షిత్ మెహ్రా.. నిర్మాణ సంస్థలతో సమావేశమై చర్చించినట్లు తెలిసింది. పునరుద్ధరణ వ్యయంతో సహా అన్ని అంశాలను ఆయన మంత్రివర్గానికి నివేదించనున్నారు.

రూ.800 కోట్ల పెండింగ్ బిల్లులు

మూడు బ్యారేజీల గుత్తేదారులకి సుమారు రూ.800 కోట్ల పెండింగ్ బిల్లులున్నాయి. మేడిగడ్డ నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీకి సుమారు రూ.460 కోట్లు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ సంస్థలకు రూ.170 కోట్ల మేర చొప్పున బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఆ మొత్తంపై గుత్తేదారులు ఒత్తిడి చేస్తున్నారు. ఈ బిల్లులు ఇవ్వకుండా పునరుద్ధరణ పనులు చేయడం కష్టమని అధికారులకు స్పష్టం చేయడంతో నీటిపారుదల శాఖ మంత్రి వద్ద ఆ అంశంపై సమావేశం జరగనున్నట్లు తెలిసింది. మూడు పంపుహౌస్‌ల నిర్వహణకి చెందిన బిల్లులు నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్నట్లు సంబంధితవర్గాలు తెలిపాయి. పెండింగ్ బిల్లులు చెల్లించకుండా, నిర్మాణ సంస్థతో నిర్వహణపై ఒప్పందానికి రాకుండా నాన్చుతూ పోవడం వల్ల పంపుహౌస్‌ల్లో సమస్యలు ఎదురవుతాయని ఇంజినీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కలీదందా గుట్టురట్టు

- రూ.1.42 కోట్ల సరకు సీజ్



టీ మీడియా,అక్టోబర్8, ప్రొద్దుటూరు(కడప జిల్లా) : ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న కల్తీరాయుళ్ల గుట్టు రట్టయింది. పాతబడిపోయిన సరకుకు రసాయనాలు దట్టించి, కొత్తవాటిలా నిగనిగలాడేలా చేసి మార్కెట్లోకి వదులుతున్న భారీ కుంభకోణం వెలుగుచూసింది. కడప జిల్లా ప్రొద్దుటూరులో విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో ఈ కల్తీ దందా బట్టబయలైంది. ఏకంగా రూ.1.42 కోట్ల విలువైన రసాయనాలతో కూడిన సరకును అధికారులు సీజ్ చేశారు.ప్రొద్దుటూరు పట్టణంలోని మండి బజార్ వాణిజ్య కార్యకలాపాలకు కేంద్ర బిందువు. ఇక్కడ 'జ్యోతి' పేరుతో ఓ కంపెనీ కార్యకలాపాలు సాగిస్తోంది. దేశీయ మార్కెట్‌లో విక్రయించే ధనియాల నాణ్యతను పెంచేందుకు ఈ కంపెనీలో భారీగా రసాయనాలు వాడుతున్నారన్న పక్కా సమాచారం విజిలెన్స్ అధికారులకు అందింది. దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఆ కంపెనీపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. అక్కడ జరుగుతున్న తంతు చూసి అధికారులు విస్తుపోయారు. పాతబడిపోయి, రంగు మారిన ధనియాలకు మెరుపు తెచ్చేందుకు హానికరమైన 'సోడియం మెటా బై-సల్ఫేట్' అనే రసాయనాన్ని కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీనివల్ల పాత ధనియాలు కొత్తవాటిలా, నాణ్యమైనవిగా కనిపిస్తాయని నిర్ధారించారు.

భారీగా పట్టుబడిన సరకు వివరాలు

ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులు కళ్లు చెదిరే స్థాయిలో కల్తీ సరకును గుర్తించారు. వివిధ రకాల సరకులకు సంబంధించిన నమూనాలను సేకరించి, గోదాముల్లో ఉన్న భారీ సరకును సీజ్ చేశారు. అధికారులు సీజ్ చేసిన సరకు వివరాలు ఇలా ఉన్నాయి..రూ.17.28 లక్షల విలువైన 17,640 కిలోల రసాయనాలతో శుద్ధి చేసిన ధనియాలు.రూ.3.39 లక్షల విలువైన 3,650 కిలోల రసాయనాలు కలపని సాధారణ ధనియాలు.రూ.73.81 లక్షల విలువైన 76,100 కిలోల ఒకటో రకం శనగపప్పు.రూ.12.58 లక్షల విలువైన 31,470 కిలోల రెండో రకం వేయించిన శనగపప్పు.రూ.32.86 లక్షల విలువైన 62 వేల కిలోల శనగ గింజలు.రూ.2.27 లక్షల విలువైన 2,680 కిలోల శనగపప్పు.

ల్యాబ్‌కునమూనాలు:

పట్టుబడిన మొత్తం సరకు బరువు సుమారు 1,93,540 కిలోలు ఉంటుందని, దీని బహిరంగ మార్కెట్ విలువ రూ.1.42 కోట్లుగా ఉంటుందని విజిలెన్స్ అధికారులు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న ధనియాలు, వేయించిన శనగపప్పు నమూనాలను తదుపరి పరీక్షల నిమిత్తం ఫుడ్ సేఫ్టీ ల్యాబొరేటరీకి పంపించారు. లాభాపేక్షతో ప్రజల ఆరోగ్యాలను పణంగా పెడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

పంత్ స్థాయికి తగ్గట్టుగా ఆడడం లేదు

పంత్‌పై మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ విమర్శలు

భారత స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ రిషభ్ పంత్‌పై మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. అతడు టెస్టుల్లో రాణిస్తున్నప్పటికీ వైట్? బాల్ క్రికెట్?లో మాత్రం స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతు న్నాడని అన్నాడు. ఇటీవల కాలంలో వన్డేలు, టీ20లు, చివరికి ఐపీఎల్‌లో కూడా ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ ఘోరంగా విఫలమయ్యాడని అభిప్రాయం వ్యక్తం చేశాడు. అయితే ప్రస్తుతం స్వదేశంలో వెస్టిండీస్‌తో భారత్? వైట్?బాల్ సిరీస్?లో తలపడుతున్న క్రమంలో అతడు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "వైట్ బాల్ క్రికెట్?లో రిషభ్ పంత్ గణాంకాలు చూస్తే నాకు నిజంగా ఆశ్చర్యంగా ఉంది. వన్డే, టీ20, ఐపీఎల్? ఇలా ఎందులోనూ తన స్థాయికి తగ్గట్లుగా ఆడలేకపోతున్నాడు. ఇది నాకు ఒక చిక్కుముడిలా అనిపిస్తుంది. అందుకే నాకు ఓ అవకాశం లభిస్తే, అతడి సమస్యను పరిష్కరించాలని అనుకుంటున్నాను" అని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో జరిగిన పాడ్‌కాస్ట్‌లో పార్థివ్ పటేల్ పేర్కొన్నాడు. అయితే ఇదే సందర్భంలో వన్డేల్లో రాణించాలంటే రిషభ్ ఏయే అంశాల్లో మెరుగుపడాలో పార్థివ్ పటేల్ ప్రస్తావించాడు. ఈ ఫార్మాట్‌లో కేవలం భారీ షాట్లు ఆడే పవర్ గేమ్ పర్ఫెక్ట్ కాదని అన్నాడు. అతడు విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ మాదిరిగా భారీ ఇన్నింగ్స్‌ను నిర్మించడం, అందుకు తగ్గ స్ట్రాటజీని పంత్ నేర్చుకోవాలని అభిప్రాయపడ్డాడు. "వన్డే క్రికెట్‌లో ఒక టెంపో అవసరమని నేను భావిస్తాను. కేవలం ఫోర్లు, సిక్సర్లు కొట్టడమే కాదు. సింగిల్స్ తీసే సామర్థ్యం, ??అలా చేయాలనే ఉద్దేశం కూడా ఉండాలి. కోహ్లీ, గిల్ బ్యాటింగ్ చేసే విధంగా ఈ రెండూ అవసరం. అక్కడే అతను ఆ టెంపోను అందుకోవాలి. అయితే రెండో కీపర్‌గా ఎంపికైనప్పుడు జట్టులో మీపై ఫోకస్ ఉండదు. అదే సమయంలో ఇషాన్ కిషన్ లాగా ఎవరైనా డొమెస్టిక్? క్రికెట్‌లో అద్భుతంగా రాణించినప్పుడు, ఆ స్థానంలో ఇంకొకరిని తీసుకుంటారు. జట్టులో రెండో వికెట్ కీపర్‌గా ఉండడం ఎంత కష్టమో నాకు తెలుసు" అని పార్థివ్ పటేల్ అన్నాడు. అయితే ఇదే సమయంలో టెస్టుల్లో పంత్ ఆటతీరును పార్థివ్ మెచ్చుకున్నాడు. ఈ సుదీర్ఘ ఫార్మాట్?లో ఆకట్టుకుంటున్నాడని అన్నాడు. "టెస్టుల్లో మాత్రం పంత్ ఆకట్టుకుంటున్నాడు.

కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా న్యాయవాదుల రాస్తారోకో



టీ మీడియా,అక్టోబర్8, ఖమ్మం లీగల్ :కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఖమ్మం కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ఎదుట రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని, అక్రమ అరెస్టులను ఖండించాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. "బీజేపీ డౌన్ డౌన్" జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డిపై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న ప్రజాప్రతినిధులపై దాడులు జరగడం ఆందోళనకరమన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఎంపీపై జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పాక్షికత ఉండాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేసే విధంగా ఎన్నికల సంఘం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

న్యాయవాదులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల అనుసరిస్తున్న విధానాలను పునఃపరిశీలించాలని, తెలంగాణ ప్రజల హక్కులు, ప్రయోజనాలను గౌరవించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రతి ఒక్కరికీ కల్పించాలని కోరారు. ప్రజా సమస్యలపై న్యాయవాదులు ప్రజల తరఫున తమ గళాన్ని నిరంతరం వినిపిస్తారని పేర్కొన్నారు.ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్ చౌదరి కార్యక్రమంలో పాల్గొని న్యాయవాదుల నిరసనకు మద్దతు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువల పరిరక్షణకు న్యాయవాదులు తమ వంతు బాధ్యతగా నిలబడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు బత్తుల బసవపు పున్నయ్య, కర్లపూడి శ్రీనివాసరావు, వై.వి. శ్రీనివాస్ నాయుడు, సింగం జనార్దన్, కాసర రాజశేఖర్ రెడ్డి, హేమంత్ కుమార్, ఆకుల శేఖర్, ఎస్వీ రమణ, ఆర్ ఎల్ ఎన్ శాస్త్రి, పాములు దానయ్య చంద్రశేఖర్ గుప్తా, డోన్వాన్ వెంకియ్య, డి .రాము,పంబ నాగేశ్వరరావు, పి. పాపారావు, చంద్రశేఖర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. మహిళా న్యాయవాదులు వూట్కూరి విజయలక్ష్మి, ప్రవళిక, అనుష తదితరులు కూడా పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.